
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
ఆదివారం 18 ఆగస్టు 2024



గరిష్ఠం 34.0
కనిష్ఠం 23.4

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	590 (312.5050)	68,984	69,884
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.38 (3.78)	768.05	564.83
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	174.34 (44.74)	58,450	57,698

చికెన్ ధరలు | లైవ్: రూ.116 | డ్రెస్: రూ.166 | స్కిన్‌లెస్: రూ.190



ప్రైవేట్ వరి విత్తనాల పాగా

నాగార్జున సాగర్ ఆయకట్టు వరి సాగుకు ప్రసిద్ధి. గతంలో సంప్రదాయ వరి పంటలకు నెలవైన ఆయకట్టులో నేడు సన్న రకాల పేరుతో ప్రైవేట్ విత్తనాల సంస్థలు పాగా వేశాయి. వ్యాపారుల కు లాభసాటిగా మారిన ఈ రకాల సాగు రైతులకు మాత్రం నష్టాన్ని కలిగించి కన్నీళ్లు పెట్టిస్తున్నాయి.
- మిర్యాలగూడ(వ్యవసాయం)

- ఆయకట్టులో 90శాతం అవే సాగు
- తెగుళ్లతో నష్టపోతున్న రైతులు
- మిల్లర్ల ఆసక్తితో తప్పని సాగు

నాగార్జునసాగర్ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 6.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ప్రాంతంలో దశాబ్దాలకాలంగా ప్రైవేట్ వరి విత్తనాల సాగు గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం 90శాతం మేర వివిధ రకాల ప్రైవేట్ రకాలైన చింట్లు, హెచ్‌ఎంటీ వంటి విత్తనాలు సాగవుతున్నాయి. కేవలం 10శాతం మాత్రమే సంప్రదాయ వరి రకాలు సాగవుతున్నాయి.

సంప్రదాయ వరి విత్తనాలకు స్వస్తి

రాష్ట్రంలో 1980లో ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ పరిశోధనా సంస్థ నుంచి విడుదలైన బీపీటీ-5204 (సాంబమసూరి) వరి రకం దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ రకం వరి తెగుళ్లను సమర్థంగా తట్టుకోవడంతో పాటు ఎకరానికి 40-50 బస్తాల వరకు దిగుబడి వచ్చేది. రైతులకు ఈ రకం సాగు లాభసాటిగా ఉండేది. సన్నగా ఉండటంతో పాటు రుచిగా ఉండేది. మార్కెట్లో మంచి గిరాకీ కూడా పలికేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు ఒడిషా తదితర రాష్ట్రాల్లో ఈ పంట లక్షల ఎకరాల్లో సాగైంది. నాలుగు దశాబ్దాల పాటు ఈ రకానికి వానాకాలం సాగులో తిరుగులేకుండా పోయింది. కాలక్రమేణా వినియోగదారుల అభిరుచుల్లో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. చాలా సన్నగా ఉండే రకాలకు మార్కెట్లో డిమాండ్ పెరగడంతో బీపీటీ సాగును రైతులు తగ్గించి ప్రైవేట్ విత్తనాల వైపు మొగ్గుచూపుతున్నారు.

అనివార్యంగా ప్రైవేట్ రకాల సాగు

సాగర్ ఆయకట్టులో అత్యధికంగా పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ఉన్నాయి. ధాన్యం కొనుగోలులో మిల్లర్లదే కీలక పాత్ర. మర్కెట్లో వారు చెప్పిందే వేదం. ప్రైవేట్ వరి వంగడాలు సన్నగా ఉండటంతో ఈ రకాలకు మార్కెట్లో ధర పలుకుతుండటంతో మిల్లర్ల ఈ రకాలను కొనుగోలు చేస్తున్నారు. బీపీటీ వరి రకాలు సాగు చేసినా మిల్లర్లు కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. నాలుగేళ్లుగా ప్రైవేట్ రకం ధాన్యాన్ని క్వింటాకు రూ.2,200 చెల్లించిన మిల్లర్లు బీపీటీ ధాన్యానికి కనీసం రూ.1,700 కూడా చెల్లించడం లేదు. చాలా మంది మిల్లర్లు అసలు ఈ రకాలను కొనుగోలు చేయడం లేదు. యాసంగిలో అత్యధిగా సాగయ్యే ఎంటీయు-1010 వంటి రకాల ధాన్యాన్ని ప్రభుత్వరంగ సంస్థలు మినహా మిల్లర్లు కొనుగోలు చేయడం లేదు. ఈ రకం ధాన్యాన్ని 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాల్సి రావడంతో గత్యంతరం లేని పరిస్థితిలో అధిక ఉష్ణోగ్రతలు తట్టుకోలేని ప్రైవేట్ రకాలను సాగు చేయాల్సి వస్తోందని, దిగుబడులు అంతగా రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలున్నా

రాష్ట్రంలో ప్రభుత్వరంగ వ్యవసాయ పరిశోధనా సంస్థలు ఉన్నా, ప్రైవేట్‌కు దీటుగా మార్కెట్లో డిమాండ్ ఉన్న అతి సన్న రకం వంగడాలను రూపొందించలేకపోతున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం పరిశోధనా సంస్థ ఆర్‌ఎన్‌ఆర్-15048, కేఎన్‌ఎం, జేజీఎల్, కేపీఎస్ వంటి వందల రకాల విత్తనాలు రూపొందించింది. ఈ విత్తనాలు చాలా వరకు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎకరానికి 40బస్తాలకు పైగా దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. వీటి సాగు రైతులకు లాభసాటిగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయినా మార్కెట్లో ఈ రకం విత్తనాలు ప్రభావం చూపలేకపోయాయి. గింజ పరిమాణంలో తేడా ఉండటంతో పాటు ప్రైవేట్ రకాల మాదిరిగా పచ్చి ధాన్యం విక్రయానికి అనువుగా లేకపోవడంతో మిల్లర్ల నుంచి ఆదరణ లభించడం లేదు. నాణ్యమైన విత్తనాలు రూపొందించినా, మార్కెట్‌ను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయడం లేదనే విమర్శలూ ఉన్నాయి. వ్యాపారులతో చర్చించి ప్రభుత్వరంగ సంస్థలు రూపొంచిన వంగడాలను కొనుగోలు చేసేలా ఒప్పదం చేసుకుంటే తప్ప ప్రభుత్వ సంస్థ విడుదల చేసిన రకాలను సాగు చేసే పరిస్థితి కనిపించడం లేదనేది రైతుల వాదన.

ప్రైవేట్ వరి రకాలతో నష్టం



గతంలో వానాకాలంలో బీపీటీ, యాసంగిలో ఎంటీ యూ-1010 రకాలను సాగుచేశా. మంచి దిగుబడులు వచ్చేవి. ఐదేళ్ల నుంచి ఆ రకం ధాన్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేయడం లేదు. ప్రైవేట్ రకాలకు మార్కెట్లో డిమాండ్ ఉండటంతో వాటినే సాగు చేస్తున్నా. తెగుళ్లు వ్యాప్తి అధికం గా ఉంది. దిగుబడులు ఎకరానికి 20-30 బస్తాలు మించి రావడం లేదు. గింజ మరీ సన్నగా ఉండటంతో బరువు తూగడం లేదు. యాసంగిలో అయితే తాలు అధికంగా వస్తోంది. ఒక్కోసారి పెట్టుబడులు రాక నష్టపోతున్నాం.
- ఉగ్గిడి అంజనేయులు, రైతు, త్రిపురారం

ఈ రకాలతో నష్టమే

మార్కెట్‌ను అనుసరించి ఆయకట్టులో పంటల సాగు సరళిలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇదే అదునుగా ప్రైవేట్ విత్తన కంపెనీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. విత్తనాలకు డిమాండ్ బాగా ఉండటంతో ధరలు భారీగా పెంచారు. కేవలం 10కిలోల విత్తన ధర రూ.1,000 నుంచి రూ.1,100 వరకు విక్రయిస్తున్నారు. ఎకరం వరి నాటుకు 15 నుంచి 20కిలోల వరకు విత్తనం అవసరం కాగా, రూ.1,500 నుంచి రూ.2,000 వరకు ఖర్చు వస్తోంది. వరి నారు పోసిన మొదలు నాటు వరకు అగ్గి తెగులుతో పాటు మొగిపురుగు, ఆకుచుట్టు పురుగు, కాండం కుళ్లు, పాము పొడ, మెడ విరుపు, వరి కర్ర సన్నగా ఉండటంతో దోమ వ్యాప్తి అధికంగా ఉంటోంది. రసాయనిక ఎరువులతో పాటు పురుగు మందులు అధికంగా పిచికారీ చేయడం వల్ల పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి. సంప్రదాయ వరి రకాల సాగుకు ఎకరానికి రూ.20,000 నుంచి రూ.25,000 వరకు పెట్టుబడులు అవుతుండగా, ప్రైవేట్ రకాలకు రూ.30,000 నుంచి రూ.40,000 వరకు ఖర్చు వస్తోంది. అయినా తెగుళ్ల నియంత్రణలోకి రాకపోవడంతో ఎకరానికి 20-30 బస్తాల దిగుబడి రావడం కష్టంగా మారింది. దీంతో కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు భారీగా నష్టపోతున్నారు. మిల్లర్లకు కాసులు కురిపిస్తున్న ప్రైవేట్ వరి వంగడాలు రైతులను అగాధంలోకి నెడుతున్నాయి. ఈ విత్తనాలు వాతావరణ మార్పులకు తట్టుకోలేకపోవడంతో పాటు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటమే కారణమని వ్యవసాయశాఖ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పెట్టుబడులు తగ్గినప్పుడే
వ్యవసాయం లాభసాటి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

నల్లగొండ, ఆగస్టు 17: వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి దిగుబడి పెంచుకున్నప్పుడే రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన వ్యవసాయ ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆగస్టు 15లోగా చెప్పిన విధంగా రుణమాఫీని ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. రూ.2లక్షలకు మించి ఉన్న మొత్తాన్ని బ్యాంకులకు వెంటనే చెల్లిస్తే రూ.2లక్షలను ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. అలాంటి ఖాతాలు రాష్ట్ర వ్యాప్తంగా 10 నుంచి 12వేలు ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 బ్యాంకుల్లో 42లక్షల ఖాతాలు ఉన్నట్టు గుర్తించి రూ.31వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిచిదని, ఆయా బ్యాంకులు, వ్యవసాయశాఖ కార్యాలయంలో నోడల్ అధికారులను ఏర్పాటు చేసి రుణమాఫీ పూర్తిచేసేలా ఏర్పాటు చేశామన్నారు. తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో మోసం చేయదన్నారు. రైతు రుణమాఫీలో నల్లగొండ జిల్లాకే అత్యధికంగా రూ.1,433కోట్లను 1,72,785మంది రైతులకు మాఫీ చేశామన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నూతన ఆవిష్కరణలను తెలియజేసేందుకు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. వ్యవసాయంలో కూలీల కొరతను తీర్చేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే 4లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని, ఇప్పటి వరకు 34.8కి.మీల మేర పనులు పూర్తయ్యాయని, మరో 9.5కి.మీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, మూడేళ్లలో ఎస్‌ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి సాగునీరు అందిస్తామన్నారు. ఇటీవల బ్రాహ్మణవెల్లంల ట్రయల్ రన్ ప్రారంభించామని తెలిపారు. ఏఎమ్మార్పీ కాల్వల లైనింగ్, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలను పూర్తి చేస్తామన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఎవ్వరూ మరిచిపోకూడదన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ప్రతీ నెల ఉద్యోగులకు మొదటి తేదీన వేతనాలు ఇస్తున్నామన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా విత్తనాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, రైతుబడి నిర్వాహకులు రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన యంత్రాలను వారు తిలకించారు.

తీజ్ గిరిజనుల సంప్రదాయం

తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో గిరిజన సంఘాలు ఏర్పాటు చేసిన తీజ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తొలకరి ముందు ఎంతో సంతోషంగా గిరిజనులు ఈ పండుగను నిర్వహించుకుంటారన్నారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, నోముల వీరేశం, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

- పకడ్బందీగా పంపిణీ చేయాలి
- అటవీశాఖ మంత్రి కొండా సురేఖ

నల్లగొండ, ఆగస్టు 17: అర్హులకు పోడు భూముల పట్టాలు పకడ్బందీగా పంపిణీని చేయాలని అటవీ,పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆర్‌వోఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారుడికి చేరేలా నివేదిక అందించాలన్నారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన పోడు భూముల పట్టాల వివరాలను, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నివేదిక రూపంలో అందజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సాగుతున్న అటవీ భూముల వివరాలను కూడా నివేదించాలన్నారు. దరఖాస్తులను తిరస్కరించిన పక్షంలో వాటికి కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎఫ్‌వో రాజశేఖర్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, హౌసింగ్‌శాఖ పీడీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 17: ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని, జిల్లా స్థాయిలో బీఎల్‌వోలు మొదలు ఏఈఆర్‌వోల వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్‌వోలు, డీఎల్‌వోలను సూపర్‌వైజర్లుగా నియమిస్తామన్నారు. వారితో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తామని, బీఎల్‌వోలు ఖాళీగా ఉన్న చోట నియామకం చేపడతామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు సీఈవో లోకేష్‌కుమార్, అదనపు కలెక్టర్లు టి.పూర్ణచంద్ర, జె.శ్రీనివాస్, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు రవి, శ్రీనివాస్‌రావు, శ్రీరాములు, ఎలక్షన్ డీటీ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



సమావేశంలో మట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

నల్లగొండ రూరల్, ఆగస్టు 17: ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక మగ్దుం భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బీసీ సొరంగ మార్గం, డిండి ప్రాజెక్టులను పూర్తిచేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మేరకు నెరవేర్చాలన్నారు. రుణమాఫీ విషయంలో రైతుల సందేహాలను నివృత్తి చేసి అందరికీ అమలయ్యేలా చూడాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం శరవేగంగా చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాసామ్యాన్ని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బీసీ, డిండి సాగునీరు ప్రాజెక్టులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, కలకొండ కాంతయ్య, ఉజ్జిని రత్నాకర్, మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, బొల్గురి నర్సింహ, అంజాచారి, గురిజ రామచంద్రం, తీర్పరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ నీటితో రైతుల కాళ్లు కడుగుతాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తిప్పర్తిలో పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి, ఆగస్టు 17: ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గాన్ని పూర్తిచేసి రైతుల కాళ్ల కడిగి రుణం తీర్చుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నా రు. శనివారం తిప్పర్తి మండల కేంద్రానికి వచ్చిన ఆయన నకిరేకల్-వజీరాబాద్, నల్లగొండ-మిర్యాలగూడ రహదారుల, కూడళ్ల అభివృద్ధికి రూ.10కోట్ల తో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిప్పర్తి కూడలిని మరో శిల్పకళావేదికలా అభివృద్ధి చేసి అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామన్నా రు. ఈ పనులను దసరాలోపే పూర్తి చేసి సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభింపజేయిస్తానన్నారు. స్థానిక రైతుల కోరిక మేరకు డీ-37, 39, 40, 41 డిస్ట్రిబ్యూటరీలకు నీరు విడుదలచేసి త్వరలో అన్ని చెరువులను నింపుతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఎల్‌బీసీలో మిగిలిన పనులను 24 నెలలో పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో వేతనాలు ఇవ్వలేని స్థితి నుంచి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వరకు తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, నాయకులు పాశం రాంరెడ్డి, నాగులవంచ విజయలక్ష్మి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, బద్దం సుధీర్, జాకటి మోష, ముత్తినేని నాగేశ్వర్‌రావు, రొట్టెల రమేష్, ఎస్‌కె.మోయిజ్, మద్రి యాదగిరి, పల్లపు వెంకన్న, వాడాల జానయ్య, రాగి మురళి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని పెద్దసూరారం గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ల్యాప్‌టాప్‌లు అందజేశారు. గ్రామానికి చెందిన ఎన్నారైలు ఏడుదొడ్ల శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సృజన, ఏడుదొడ్ల ఓం ప్రకాష్, ఇందు సహకారంతో అదే గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని జాకటి పూజిత, నల్లగొండకు చెందిన విద్యార్థిని గాదే స్ఫూర్తికి ల్యాప్‌టాప్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రతిక్ ఫౌండేషన్ సీఈవో ఎంవీ.గోనారెడ్డి, జూకూరి రమేష్, వంగూరి లక్ష్మయ్య, ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలతో జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

నార్కట్‌పల్లి: కృష్ణా జలాలతో జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బీ.వెల్లెంలలో ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా నకిరేకల్ నియోజకవర్గంలోని 60వేల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టును త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి శనివారం నల్లగొండలో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ మార్గమధ్యలో నార్కట్‌పల్లిలో విలేకరులతో మాట్లాడారు. వారం రోజుల క్రితమే బీ.వెల్లెంల పంప్‌హౌస్‌లో ఓ మోటారును అధికారులు ట్రయల్ రన్ చేసి నడింపించారని, శనివారం మరో మోటారుకు ట్రయల్ రన్ చేశారన్నారు. నల్లగొండలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభంతో పాటు అదే రోజు ఉదయ సముద్రం ప్రాజెక్టు పంప్‌మోటార్లకు సీఎం స్విచ్చాన్ చేస్తారని తెలిపారు. అనంతరం ఎల్లారెడ్డిగూడంలో తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్, ప్రజ్ఞాపురం సత్తి, వేముల సత్యం, మాడుగుల నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో కేక్ కట్‌చేస్తున్న మంత్రి

అర్హులందరికీ రుణమాఫీ కోసం స్పెషల్ డ్రైవ్

- ఉమ్మడి జిల్లాకు మరో ఐదు కొత్త బ్రాంచ్‌లు
- డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి




రైతులకు రుణమాఫీ చెక్కులు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 17: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో రుణమాఫీపై సొసైటీ చైర్మన్లు, సీఈవోలు, ఇతర అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలువురు రైతులకు రుణమాఫీ చెక్కులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 36 బ్రాంచ్‌ల పరిధిలో మొత్తం 89,888 మందికి సంబంధించిన రుణమాఫీకి రూ.499.98కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటి వరకు రుణమాఫీగా రూ.279.76కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయన్నారు. మిగతా రుణమాఫీ సొమ్ము సాంకేతిక కారణాలతో నిలిచినందున వారం రోజుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అందరి రుణాలు జమచేస్తామన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల నెంబర్లు తప్పుగా ఉండటంతో రుణమాఫీ నిలిచిందన్నారు. ప్రతీ రైతుకు న్యాయం చేసేందుకు తమ పాలకవర్గం కృషి చేస్తోందన్నారు. స్పెషల్ డ్రైవ్ సందర్భంగా రైతులు అధికారులను కలిసి వారి ఖాతా నెంబర్లు, ఆధార్ కార్డులను సరిచూసుకొని రుణమాఫీ పొందాలన్నారు. ప్రతీ సహకార బ్యాంకులో అధికారులు, ప్రజా ప్రతినిధులు రుణమాఫీ కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కొత్త మరో ఐదు బ్రాంచ్‌లు వచ్చాయని, మరో ఆరు బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు పంపామన్నారు. కొత్తగా తిప్పర్తి, ఆత్మకూర్(ఎం), సంస్థాన్‌నారాయణపురం, గరిడేపల్లి, దామరచర్ల బ్రాంచ్‌లు ఏర్పాటవుతాయన్నారు. కొత్తగా టెస్కాబ్ నుంచి రూ.90కోట్ల రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. ఎల్‌టీ లోన్‌లకు పరిమితి అనేది లేకుండా రుణాలు ఇస్తామన్నారు. విదేశీ విద్య కోసం ఎకరానికి రూ.5లక్షల చొప్పున రూ.35లక్షల రుణాన్ని అందిస్తామన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకును తీర్చిదిద్దడమే గాక, రూ.3వేల కోట్ల టర్నోవర్‌కు తీసుకెళ్లామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో మోసం చేసిన ప్రభుత్వం

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 17: రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని, రైతులు ఈ విషయంపై తిరుగుబాటు చేస్తారనే భయంతో దాడులు మొదలు పెట్టారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత రూ.49వేల కోట్లను రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ తరువాత క్యాబినేట్ సమావేశంలో రూ.31కోట్లు, మళ్లీ మాట మార్చి రూ.27కోట్లు, ప్రస్తుతం రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి మోసం చేసిందన్నారు. రైతులను నమ్మించి గొంతు కోశారని, పాస్‌పుస్తకాలు పెట్టి రుణాలు పొందిన రైతులను దొంగలుగా క్రియేట్ చేయడం బాధకరమన్నారు. రాహుల్‌గాంధీతో సహా కాంగ్రెస్ పార్టీ నేతలంతా రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాటతప్పారన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని, ఆయన దొంగలాగా బీజేపీతో ములాఖత్ అయ్యారని అన్నారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించేందుకు సీఎం యత్నిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని అన్నారు. జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లాగానే తమ పార్టీ ఆఫీసు ఉందని, అన్ని పార్టీలకు ఉన్న నిబంధనలు తమకు వర్తిస్తాయన్నారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, నాయకులు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నిరంజన్‌వలీ, మాలే శరణ్యారెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, తండు సైదులుగౌడ్, బోనగిరి దేవేందర్, దేప వెంకట్‌రెడ్డి, షైనం శ్రీనివాస్, యాదయ్య, కరీంపాషా, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ - కాచిగూడ 2.15,9.00 | జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,6.30 | పద్మావతి - కాచిగూడ 8.00,11.30,2.45,5.45 | శాంతి - నారాయణగూడ 11.00,6.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.15,10.05

ప్రసాద్ - ఎన్‌టిఆర్ గార్డెన్స్ 8.00,8.00,11.00,2.00 5.00,8.00,11.00PM | PVR బికాన్ - హైటెక్ సిటీ 9.05,12.45,3.55,7.35,11.00 | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.50,1.10,7.30,10.50 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.05,1.15,4.30,8.00,11.20 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.15,1.15,7.15,11.05 | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 9.05,12.45,4.00,7.35,10.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.30,1.30,7.20,11.10 | సుధ ఎ/సి - శాలిబండ 10.10,1.20,8.00,11.20PM | ఏషియన్‌రాధిక - కాప్రా 10.10,1.15,4.20,7.25,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.00,12.55,3.50,7.45,10.40 | INOX బినాక్స్ - బంజారాహిల్స్ 9.20,12.40,4.00,7.20,10.40 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.30,1.30,7.20,11.10 | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.45 | జెపి ఎ/సి - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



RR MOVIES & RENUKA YELLAMMA FILMS THRO PRK FILMS 9154578901

నృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు

యాదగిరిగుట్ట రూరల్, ఆగస్టు 17: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో శనివారం నిత్యపూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. సుప్రభాతసేవలో మేల్కొలిపిన అర్చకస్వాములు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభులను సువర్ణ ప్రతిమూర్తులను వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలను అభిషేకించి తులసి దళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్యకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో అత్యంత వైభవంగా చేపట్టారు. అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవారులను ముగ్ధమనోరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ప్రధానాలయ ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన అర్చకులు సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు సహస్రనామార్చనలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్యకైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. కొండపైన శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామికి మహామండపంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. కాగా ధార్మిక సాహిత్య సంగీత సభల్లో భాగంగా పరవీణ మ్యూజిక్ అకాడమి శ్రీమతి శాంతి చంద్రిక బృందం వారితో భక్తి సంగీతం, హైదరాబాద్ జేఎస్ డ్యాన్స్ అకాడమీ శ్రీఖర్ మాస్టర్ బృందం కూచిపుడి నృతం కార్యక్రమాలను నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐఏఎస్ ఆర్.ముత్యాలరాజు కుటుంబ సమేతంగా, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్ స్వామి వారిని వేర్వేరుగా దర్శించుకున్నారు.



సుదర్శన నారసింహ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | PVR పివిఆర్ - ముసారాంబాగ్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
జె.పి.సినిమాస్ - చందానగర్ | PVR అట్రియమ్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | PVR ఎస్‌ఏవోఎమ్ - మల్లాపూర్

GANESH BHARI 9296509333

MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

శాంతి 70ఎంఎం - నారాయణగూడ	శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	ఈశ్వర్ 70 - అత్తాపూర్	వైజయంతి 70 ఎ/సి - నాచారం
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం	సంగీత 70 ఎ/సి - ఆర్‌సిపురం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఎస్ఐ వోమ - మల్లాపూర్ | ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | సినీటౌన్ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
బికాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | బిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీమ్యాక్స్ - మౌలాలి

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విమల్ 70 - బాలానగర్ | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటెదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

మూసీలో గుర్తు తెలియని మృతదేహం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

కేతేపల్లి, ఆగస్టు 17: మూసీ నదిలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. నల్లగొండ జిల్లా కే తేపల్లి మండలం ఉప్పలపహాడ్ గ్రామ శివారులోని మూసీనదిలో 60 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడి ఆచూకీ కోసం పరిసర మండలాలు, గ్రామాలకు చెందిన వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని వైరల్ చేసినా మృతుడి వివరాలు లభించలేదని ఎస్ఐ శివతేజ తెలిపారు. మృతుడి ఒంటిపై గ్రే కలర్ టీ షర్టు, నీలం రంగు జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడని, ఆనవాళ్లు తెలిసిన వారు 872670180కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. మృతదేహాన్ని నకిరేకల్ ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపచినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కేతేపల్లి, ఆగస్టు 17: నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాములలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ శివతేజ తెలిపిన మేరకు సంఘటన వి వరాలిలా ఉన్నాయి. నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన తీగల దిలీప్ (22) జాతీయ రహదారిపై కాలినడకన సూర్యాపేట వైపునకు వెళ్తుండగా ఇనుపాముల గ్రామ శివారులోని వెనక నుంచి గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దిలీప్ అక్కడికక్కడే మృతి చెం దాడు. దిలీప్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. దిలీప్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

సాగర్ రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల


నాగార్జునసాగర్ రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్, ఆగస్టు 17: నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండు క్రస్ట్‌గేట్లను ఏడు అడుగుల మేరకు ఎ త్తి 22,400క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చే స్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590(312.0450టీఎంసీలు)అడుగులు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీరు నిల్వ ఉంది. ఎగువన శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు(215.8070టీఎంసీలు) కాగా ఆ ప్రాజెక్టుకు ఎగువ నుంచి 92,234 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండటంతో ప్రస్తుతం 881.20 అడుగులుగా(194.7599టీఎంసీలుగా) నీరు నిల్వ ఉంది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాలల్లో విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు 68,984 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో సాగర్ నీటి మట్టం ప్రస్తుతం 590 అడుగులుగా ఉంది. సాగ ర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,375 క్యూసెక్కులు, ఎడ మ కాల్వకు 7518 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,191 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, రెండు క్రస్ట్‌గేట్లను ద్వారా 22,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 69,884 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 68,984 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది.

పులిచింతల రెండు గేట్ల ద్వారా నీటి విడుదల

మేళ్లచెర్వు: ఉభయ రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టు రెండు రేడియల్ క్రస్ట్‌గేట్లను 2.5 మీటర్లు ఎత్తు 41,698 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలచేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175(45.77టీఎంసీలు) అడుగులు కాగా శనివారం సాయంత్రానికి 174.34(44.74 టీఎంసీలుగా) అడుగులుగా నమోదైంది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 58,450 క్యూసెక్కులు వస్తుండగా, తెలంగాణ జెన్‌కో విద్యుత్ కేంద్రం నుంచి 16 వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ నాలుగు యూనిట్ల ద్వారా 104 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నారు. కాగా ప్రాజెక్టు ఔట్‌ఫ్లో 57,698 క్యూసెక్కులుగా నమోదైంది.

మూసీకి నిలకడగా ఇన్‌ఫ్లో

కేతేపల్లి : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో నిలకడగా కొనసాగుతోంది. హైదరాబాద్ జంటనగరాలతో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాల తో కొద్దిరోజులుగా వరద నీరు దిగువన మూసీ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది. ఈ క్రమంలో శుక్రవారం సా యంత్రానికి 662.03క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో శనివారం సాయంత్రానికి స్వల్పంగా పెరిగి 768.05 క్యూ సెక్కులుగా నమోదైంది. 645(4.46టీఎంసీల)అడుగు ల నీటిమట్టం కలిగిన ప్రాజెక్టులో ప్రస్తుతం 642.38 (3.78టీఎంసీల) అడుగులుగా నీటిమట్టం ఉంది. మూసీ ఆయకట్టులో వానాకాలం పంటల సాగు కోసం కుడికాల్వకు 305.95క్యూసెక్కులు, ఎడమ కా ల్వకు 258.88క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మహిళ మెడలోంచి గొలుసు అపహరణ

▸▸ దొంగను పట్టుకున్న స్థానికులు ▸▸ విచారిస్తున్న పోలీసులు

సూర్యాపేట క్రైం, ఆగస్టు 17 : మహిళ మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్లిన వ్యక్తిని స్థానికులు పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జరిగింది. బాధితురాలు చంద్రకళ, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేటలోని 60 అడుగుల రోడ్డు వద్ద అదే ప్రాంతానికి చెందిన చంద్రకళ అనే మహిళ పనినిమిత్తం నడుచుకుంటూ వెళ్తోంది. ఆ సమయంలో ఓ యువకుడు ఆమె మెడలోని సుమారు రెండు తులాలకు పైగా ఉన్న బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. అప్రమత్తమైన మహిళ దొంగ, దొంగ అని కేకలు వేసింది. గమనించి స్పందించిన స్థానికులు కొందరు పారిపోతున్న దొంగను పట్టుకున్నారు. అదేవిధంగా అతడి వద్ద నుంచి అపహరించిన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. గొలుసును గట్టిగా లాగడంతో మహిళ చెవికి స్వల్ప గాయమైంది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీసీఎస్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగను స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. చోరీకి పాల్పడిన యువకుడిది ఖమ్మం జిల్లా కేంద్రం కాగా అతడు ప్రేమ వివాహం చేసుకుని ఆర్థికఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాక బీఈడీ విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం రాక ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. పోలీసులు మాత్రం తమదైన శైలిలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

గొర్రెల దొంగల పట్టివేత

చిట్యాల: గొర్రెల చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని శనివారం అరెస్ట్ చేసినట్లు నల్లగొండ జిల్లా చిట్యాల ఎస్ఐ ధర్మా తెలిపారు. శనివారం ఎస్ఐ మాట్లాడుతూ ఈ నెల 16న మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఎనిమిది మంది వ్యక్తులు ఒక ట్రాలీ ఆటో, రెండు కార్లు, ఒక బైక్‌పై తిరుగుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లారు. పోలీసులను చూసి అనుమానితులు పారిపోతుండగా వారిలో ఇద్దరిని పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. విచారణలో ఒకరు కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన గౌరారపు వీరబాబు, మరొకరు త్రిపురారం మండలం అంజనపల్లి గ్రా మానికి చెందిన నీరకంటి రాజశేఖర్‌గా గుర్తించారు. వీరంతా ఏడు నెలలుగా ఒక ముఠాగా ఏర్పడి చిట్యాల, చౌటుప్పల్, భువనగిరి, ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలో గొర్రెలను దొంగిలిస్తున్నట్లు తేలిందన్నారు. వీరి నుంచి ట్రాలీ ఆటో, రెండు కార్లు, బైక్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో గొర్రె పొట్టేలు మృతి

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 17: విద్యుదాఘాతంతో గొర్రె పొట్టేలు మృతి చెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలకేంద్రంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాల సమీపంలో శనివారం జరిగింది. స్థానికులు, బాధితురాలు కట్టబోయిన పార్వతమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రోజువారీ లాగే పార్వతమ్మ తన గొర్రెలను మేపేందుకు తీసుకెళ్తుండగా స్థానిక ఆదర్శ పాఠశాల వద్ద నీరు ఉండడంతో ఆ గొర్రె లు నీళ్లు తాగడానికి వెళ్లాయి. అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్ తగిలి గొర్రె పొట్టేలు అక్కడికక్కడే మృతి చెందింది. పొట్టేలు రూ.30వేల విలువ ఉంటుందని బాధితురాలి తెలిపింది. విద్యుత్ అధికారుల ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ వేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఆదర్శ పాఠశాల ఉంటుందని, ఒక వేళ విద్యార్థులు ఆడుకోవడానికి వెళితే పెనుప్రమాదం సంభవిస్తుందని, అధికారులు వెంటనే ఫెన్సింగ్ వేయాలని స్థానికులు కోరుతున్నారు.

రేషన్ దుకాణాల్లో దాడులు

చింతపల్లి, ఆగస్టు 17: దేవరకొండ, పెద్దవూర డీటీఎస్ అధికారులు శ్రీనివాస్ ముక్తార్ ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలో పలు రేషన్ దుకాణాల్లో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని వర్కాల, ఘడియాగౌరారం, నసర్లపల్లిలోని రేషన్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. ప్రతీ నెలా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందించాలని సూచించారు. సమయపాలన పాటించి ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అర్హులకు పారదర్శకంగా రేషన్ సరుకులు అందించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే పీడీ యాక్టు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆర్ఐసీఎస్ సైదులు పాల్గొన్నారు.

ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

డిండి: మండలంలోని కాల్వతండా వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం... డిం డి మండలం కాల్వతండా నుంచి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. కాల్వ తండా వద్ద ఆరు క్వింటాళ్లను బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఎండి.రియాజ్, మంజురుస్సేన్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దాడి ఘటనలో చిన్నారి మృతి బాధాకరం


పావని తల్లిదండ్రులను పరామర్శిస్తున్న మాజీమంత్రి జగదీ‌ష్‌రెడ్డి

● *మాజీమంత్రి గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి*

నాగారం, ఆగస్టు 17: తల్లిదండ్రులపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయి తోపులాటలో కిందపడి చిన్నారి కాసం పావని మృతిచెందడం బాధాకరమని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్‌కుమార్, రమావత్ రవీంద్రకుమార్‌లతో కలిసి పావని తల్లిదండ్రులను శనివారం పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల క్రితం జరిగిన చిన్న గొడవను మనస్సులో ఉంచుకొని ప్రత్యర్థులు రాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడి కాసం సోమయ్య, అతని భార్య మంజులను గాయపరిచారన్నారు. తల్లిదండ్రులపై దాడి చేస్తున్నారని గమనించి అడ్డుపడిన సోమయ్య-మంజుల దంపతుల చిన్న కూతురు పావని మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పావని కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు లేకుండాపోయాయన్నారు. పావని చిత్రపటానికి పూలమాలవు వేసి నివాళులర్పించారు.

నిందితుల అరెస్టు

ఈ నెల 15 తేదీన కాసం సోమయ్య, అతడి భార్య మంజులపై దాడి చేసి వారి కుమార్తె పావని మృతికి కారకులైన కడారి సైదులు, కడారి సోమయ్య, కాసం కళింగంపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ ఐలయ్య తెలిపారు. అరెస్టు చేసిన వారిని తుంగతుర్తి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచామని, జడ్జి ఆదేశం మేరకు నిందితులను సూర్యాపేట జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు. పావని అంత్యక్రియలు శుక్రవారం రాత్రి ఏడు గంటలకు పూర్తయ్యాయి. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతరు కళ్లముందే చనిపోవడంతో గుండెలవిసేలా విలపించారు. గ్రామంలో అవాంచనీయ సంఘటనలు జరగకూండా నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుక్కల దాడిలో బాలికకు తీవ్ర గాయాలు

ఆత్మకూర్(ఎస్)ఆగస్టు 17: బజారుకు వెళ్లిన బాలికపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం బొప్పారం గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొప్పారం గ్రామానికి చెందిన చెక్కల వీరభద్రం కుమార్తె మేఘన శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. వీధిలో ఉన్న నాలుగుకుక్కలు బాలికపై దాడి చేశాయి. బాలిక అరుపులకు చుట్టుపక్కల వారు వచ్చి కుక్కలను అక్కడి నుంచి తరిమే శారు. అప్పటికే బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో బాలికను తండ్రి వీరభద్రం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స చేయించారు. ఐదు నెలల నుంచి కుక్కలు గ్రామంలో ఆరుగురిపై దాడి చేసి గాయపర్చాయని గ్రామస్థులు తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ప్రాజెక్టులతోనే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

● *నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి*


విద్యార్థుల దంతాలను పరిశీలిస్తున్న రాజారెడ్డి

మర్రిగూడ, ఆగస్టు 17: నల్లగొండ జిల్లా ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం డిండి, శివన్నగూడ ప్రాజెక్టులతోనే సాధ్యమవుతుందని నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా మిషన్ భగీరథ ద్వారా కృష్ణానది జలాలను తాగిన తర్వాత ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య స్థితిగతులను ఫ్లోరోసిస్ సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు దంత ఫ్లోరోసిస్ వచ్చిందేమోనని దంతాలను పరిశీలించారు. డిండి ఎత్తిపోతల ద్వారా స్వర్ణగూడెంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ వివరించారు. ప్రాజెక్టు పనులు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన నిర్వహిస్తే ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, నాయకులు మహేశ్వరం సతీష్, గొట్టిముక్కుల ప్రకాష్, మాస బాలరాజు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, వెంకటంపేట బాలయ్య, వెలమినేటి సత్తిరెడ్డి, సురిగి యాదయ్య, వంగూరి సంజీవయ్య, పురుషోత్తం వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీనివాస్, హరికృష్ణ కోమల్ సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్


చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఆగస్టు 17: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పీఏపల్లి మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.17లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పీఏపల్లి మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, నాయకులు కుక్కల గోవర్ధన్‌రెడ్డి, నెర్మటి సతీష్‌రెడ్డి, భవానిపవన్‌కుమార్, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజమ్మ నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, లింగం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి


రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 17: ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇండియన్ బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం కారణం రుణమాఫీ కాలేదని బీజేపీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ మండలంలోని మేళ్లదుప్పలపల్లి, అనంతారం, కొత్తపల్లి గ్రామాల రైతులతో కలిసి బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం బ్యాంకులకు సీలింగ్ పెట్టడంతో బ్యాంకు అధికారులు, రైతుల వివరాలను సకాలంలో పంపలేదని, దీంతో రుణమాఫీ జరగలేదన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇండియన్ బ్యాంకులో 1,200 మంది రైతులకు, 400 మంది రైతుల వివరాలను ప్రభుత్వానికి పంపించారన్నారు. దీనికి ప్రభుత్వం సీలింగ్ విధానమే కారణమన్నారు. అందరి రైతులకు రుణమాఫీ అయ్యే వరకు రైతులకు అండగా ఉంటామని అన్నారు. ధర్నాలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజుయాదవ్, పోతెపాక సాంబయ్య, బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, రైతులు ముత్యాల శంకర్‌రెడ్డి, వెంకన్న, నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నల్లగొండ రూరల్, ఆగస్టు 17: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి, కేశరాజుపల్లి, మర్రిగూడెం, గంధంవారిగూడెం, అక్కలాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్మికులను శనివారం సీఐటీయూ నాయకులు కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21వ తేదీన పాఠశాలలో వంటలు బంద్ చేసి, హైదరాబాద్‌లోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారుగా ఏడు నుంచి ఎనిమిది నెలలు వేతనాలు, బిల్లులు, గుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు లేవని ధరలకు అనుగుణంగా మెనూచార్జి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డి అండాలు, వెంకటమ్మ, ముత్యాలి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

చండూరు, ఆగస్టు 17: ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని, ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని చండూరు సీఐ వెంకటయ్య హెచ్చరించారు. మండలంలోని ఆటో డ్రైవర్లకు శనివారం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకన్నతో కలిసి రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాజు, హెడ్‌కానిస్టేబుల్ స్వర్ణనాయక్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

గుర్రంపోడు, ఆగస్టు 17: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొద్ది మంది రైతులకు మాత్రమే మాఫీ చేయడం అన్యాయమన్నారు. రైతుభరోసా, కల్యాణలక్ష్మి, మహిళలకు రూ.2,500 ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్‌రెడ్డి, కూనూరు సైదిరెడ్డి, రఘుపతిరెడ్డి, కన్నెబోయిన అంజయ్య, కుమార్, నిశాంత్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ఫీవర్ సర్వే

చింతపల్లి, చిట్యాలరూరల్, ఆగస్టు 17: జ్వర పీడిత బాధితులకు గుర్తించేందుకు మండలంలోని గ్రామాల్లో ఫీవర్ సర్వే శనివారం కొనసాగింది. వైద్యఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆధార్‌కార్డు ప్రకారం పూర్తి వివరాలు సేకరించి అనారోగ్యానికి గురైన వ్యక్తులకు మందులు పంపిణీ చేశారు. ఇళ్లల్లో జ్వరంగా ఉన్నవారి వివరాలు నమోదు చేసుకున్నారు. అపరిశుభ్ర పాంతాలను శుభ్రం చేయించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజల కు సూచించారు.

● చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న, ఆశా కార్యకర్తలు లావణ్య, రాధిక పాల్గొన్నారు.

● చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో చిట్యాల పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేష్, సీహెచ్‌వో నర్సింగరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలతో చేయూత : డీఈవో

నల్లగొండ, ఆగస్టు 17: దివ్యాంగులకు ఉపకరణాలు ఎంతో చేయూత నిస్తాయని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. జిల్లా విద్యా సమగ్రశిక్ష, కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకరణాలు అవసరమైన పిల్లలకు ఉచితంగా పరికరాలు అందజేశారు. జిల్లాలోని 180మంది పిల్లలకు పరీక్షించి వారికి చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిల్ వంటి ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విలీన విద్య కో- ఆర్డినేటర్ వంగూరి వీరయ్య, ఆశిష్‌కుమార్, మహేంద్ర ప్రశాంత్ సింగ్, రోహిత్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి: ఐఎంఏ

మిర్యాలగూడ, దేవరకొండ, కొండమల్లేపల్లి, డిండి, గుర్రంపోడు, కనగల్, నకిరేకల్, మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 17: కోలకత్తాలోని ఆర్జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఐఎంఏ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల ఓపీ సేవలను నిలిపివేశారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారానికి ఒడిగట్టిన నిందితులను శిక్షించాలని కోరుతూ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, మెడికల్ అసోసియేషన్, ల్యాబ్ అసోసియేషన్ల సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు మాట్లాడుతూ కోలకత్తాలో మహిళ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరగడం బాధాకరమన్నారు. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని, డాక్టర్లను రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జూనియర్ డాక్టర్ హత్య కేసులో రాజకీయ నాయకుల పాత్ర ఉందని ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తొందరగా పూర్తి చేసి నిందుతులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు.

● మిర్యాలగూడలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్షురాలు మువ్వ జ్యోతి మాట్లాడుతూ నిందితులను శిక్షించాలని కోరారు. అమానవీయ ఘటనపై ప్రజలంతా సంఘీభావాన్ని తెలియజేయాలన్నారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జాడిరాజు, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, డేగ వీటి, రామయ్య, కొండల్‌రెడ్డి, హరి, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● దేవరకొండలో ఐఎంఏ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి డాక్టర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి మాట్లాడుతూ కోలకత్తాలో మహిళ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరగడం బాధాకరమని, డాక్టర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కృష్ణ, శ్రీనివాస్, నరేష్, ఐఎంఏ సభ్యులకు పలు సంఘాలు మద్దతు తెలిపారు.

● దేవరకొండలో ఏబీవీపీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గోపిచంద్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అమితేజ్, తులసిరాం, శివశంకర్, విక్రమ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ: ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఐఎంఏ నేతలు

● కొండమల్లేపల్లిలో శనివారం సాయంత్రం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సాయంత్రం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితులపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఉషారాణి, డాక్టర్ శివ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ ఉపాధ్యక్షుడు నేరపల్లి జై చరణ్, నాయకులు ఆడెపు సిద్ధు, రాజు, అనిల్, భవాని, పావని, సోని, మంజుల, రజిత, రమ్య, పల్లవి, రేణుక, సాహితి పాల్గొన్నారు.

● డిండిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. పశ్చిమబెంగాల్‌లో మహిళలకు రక్షణలేకుండా పోయిందని ఏబీవీపీ నాయకుడు గొర్రె కార్తీక్ ఆరోపించారు. కార్యక్రమంలో నగర సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీనాధ్, వైస్‌ప్రెసిడెంట్ అక్షయ్, నాగరాజు, రాజేష్, అరవింద్, చరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

● గుర్రంపోడులో పాఠశాల విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సీబీఐ దర్యాప్తు తొందరగా పూర్తి చేసి నిందుతులకు శిక్ష పడేలా చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షుడు చిట్యాల గోపిరెడ్డి, జిల్లా కార్యదర్శి బొడిగ బరత్, మండల అధ్యక్షుడు తోటిపల్లి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ కర్నాటి శివ, శ్రీను, మణి పాల్గొన్నారు.

● కనగల్‌లో తపస్వీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆర్ఎంపీలు, మహిళాసంఘాల సభ్యులు కనగల్ ఎక్స్ రోడ్డులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తపస్వీ ఆసుపత్రి ఎండీ సత్తయ్యగౌడ్, న్యాకంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీలారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సుజాత, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

● నకిరేకల్ ఐఎంఏ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్, కార్యదర్శి డాక్టర్ కె.గౌతమ్‌రెడ్డి, డాక్టర్లు చెరుకు సుధాకర్, వీరబ్రహ్మం, మంజుల, సుష్మ, శ్రీనాథ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ యువ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుమలగిరి అంజి మాట్లాడుతూ వైద్యురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణం పోసే వృత్తిధర్మాన్ని పాటిస్తున్న యువతిని హత్య చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో నాయకులు బోయిన ఉపేందర్, ప్రవీణ్‌నాయుడు, వస్కుల భరత్, కిరణ్, వినయ్, మధు పాల్గొన్నారు.


దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న డాక్టర్లు, ఐఎంఏ సభ్యులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : జైవీర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

మాడ్గులపల్లి, ఆగస్టు 17: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దర్మాపురం గ్రామంలో డి-37 కాల్వ మరమ్మతు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడంతో పాటు వారి సంక్షేమం కోసం రూ.70వేల కోట్లకు పైగా నిధులను కేటాయించిందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తుందన్నారు. మండలకేంద్రానికి వెళ్లాలంటే ప్రజలకు బస్సు సౌకర్యం లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. సాగర్‌లో నీరు పుష్కలంగా ఉన్నందున దర్మాపురం పరిధిలోని ఏడు చెరువులను నింపేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రంలోని వరదకాల్వ లోలెవల్ కాల్వలో పేరుకుపోయిన కంపచెట్ల వల్ల నీరు కిందకు రాకపోవడంతో విషయాన్ని మంత్రి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి కాల్వలో కంపచెట్లను తొలగించేందుకు ఎక్స్‌కవేటర్ పంపించడంతో మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు అంకతి సత్యం, నాయకులు సైదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మోహన్, లింగారెడ్డి, శంకర్, దశరధ, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, రామాచారి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జవాన్ మహేష్ మృతి బాధాకరం : ఎంపీ


మహేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ

హాలియా, ఆగస్టు 16: అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఈరేటి మహేష్ మృతి బాధాకరమని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీ రఘువీర్‌రెడ్డి మహేష్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే తన ప్రాణాలను దేశం కోసం అర్పించారని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట అనుముల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, పేరూరు దేవాలయం చైర్మన్ రిక్కల కొండారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, సాగర్ ప్రసాద్, సైదులు మాదిగ, భానుచందర్‌రెడ్డి, తిరుపతి, మహేష్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల సమస్యలను పరిష్కరించాలి


సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న ఆరోగ్యమిత్రలు

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 17: ఆరోగ్యమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెబాట పడుతామని మిర్యాలగూడ డివిజన్ ఆరోగ్యమిత్రలు తెలిపారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ శనివారం వారు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సిబ్బంది వేతనాలను పెంచాలని, ఆరోగ్యమిత్ర కేడర్ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా మార్చాలని కోరారు. ఆరోగ్యమిత్రల వేతనం నెలకు రూ.22,750 అందించాలని, పీఆర్సీని అమలుచేసి కనీస వేతనం రూ.35వేలు అందించాలన్నారు. వేతనాలను అ వుట్ సోర్సింగ్ విధానంలో కాకుండా కాంట్రాక్ట్ ట్రస్ట్ ద్వారా చెల్లించాలని, కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్రలు బషీరుద్దీన్, పేరెల్లి శేఖర్, కంపసాటి నాగరాజు, చందాల ఇందిరారాణి, చెన్నబోయిన సుజాత, సాలయ్య, రామగిరి, సుధాకర్, కృష్ణ, సునీత, జుబేదా పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి


మాట్లాడుతున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి

దేవరకొండ, హాలియా, ఆగస్టు 17: మునిసిపాలిటీల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని దేవరకొండ, హాలియా మునిసిపల్ కమిషనర్లు భాస్కర్‌రెడ్డి, మున్వర్‌అలీ అన్నారు. శనివారం దేవరకొండ, హాలియా మునిసిపల్ కార్యాలయాల్లో నిర్వహించిన స్వచ్ఛ సంరక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారవేత్తలు, హోల్‌సేల్ దుకాణదారులు, చికెన్, మటన్ దుకాణదారులు ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ అమ్మకాలను నిర్వహిస్తే జరిమానా వేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాస్టిక్ అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

● దేవరకొండ మునిసిపాలిటీని ప్లాస్టిక్ రహిత మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలని మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. అవగాహణ సదస్సులో పలువురు వ్యాపారులు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● హాలియా మునిసిపాలిటీలో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మున్వర్ అలీ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఈ నెల 20వ తేదీ వరకు తమ వద్ద ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను క్లియర్ చేసుకోవాలని సూచించారు. 21వ తేదీ నుంచి సోదాలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న షాపుల యజమానులకు రూ.10వేల జరిమానాతో పాటు స్టాక్‌ను స్వాధీన పరుచుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు.

గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నార్కట్‌పల్లి, వేములపల్లి, ఆగస్టు 17: గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెర్వుగట్టులో గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లాలో గంజాయి నిర్మూలన కోసం చేపట్టిన మిషన్ పరివర్తన్ కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, ప్రముఖ వైద్యుడు తోట నరసింహచారి, అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూర్ శ్రీనివాస్, నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్, గోపికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్, అధ్యాపకులు నగేష్ పాల్గొన్నారు.

● వేములపల్లి మండలంలోని రావులపెంట జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఎస్ఐ విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 7812670266 నెంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదవాలి

శాలిగౌరారం, ఆగస్టు 17: విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా భావించి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీపీఎస్ పబ్లిక్ రిలేషన్ ఫౌండేషన్ ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి అన్నారు. శాలిగౌరారంలోని జడ్పీ హైస్కూల్‌లో గతేడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బొడ్డు యజ్ఞశ్రీ, అనుముల స్పందన, సూరారం మత్స్యగిరి రూ.2500చొప్పున అందజేశారు. పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు దాతలు సాయినాథ పర్టిలైజర్స్ తరఫున నారగోని రవి, శాలిగౌరారానికి చెందిన డెంకల వెంకన్న మాతృమూర్తి డెంకల సైదమ్మ జ్ఞాపకార్థం, రిటైర్డ్ ఉపాధ్యాయులు దాచావరం జగదీష్‌బాబు సహకారంతో టైలు, బ్యాడ్జీలు, షూలు అందజేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు కల్లూరి నాగరాజు, బండారు మహేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కోట మల్లయ్య, పీఈటీ జ్యోతి, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, జమ్ము శ్రీలత, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకుల పాఠశాలకు సొంత భవనాన్ని పూర్తి చేయాలి

దామరచర్ల, ఆగస్టు 17: మండల కేంద్రంలో నిర్మిస్తున్న గిరిజన బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శనివారం ఆయన భవన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. పాఠశాలలో సుమారు 523 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ప్రస్తుతం అద్దె భవనం ఉండటంతో అరకొరమైన వసతుల నడమ విద్యార్థులు ఇబ్బందులు పడుతూ విద్యను కొనసాగిస్తున్నారని వాపోయారు. విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే గిరిజన గురుకుల బాలుర పాఠశాల నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్ర సైదానాయక్, ధీరావత్ వీరన్న, కల్యాణ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

నల్లగొండ కల్చరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పోటీలను ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలను చెందిన ఫొటోగ్రాఫర్లు సామాజిక పరిస్థితుల నేపథ్యం కలిగిన ఫొటోలను అందజేశారు. అందులో నల్లగొండ జిల్లాకు చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ ఫొటోగ్రాఫర్ కూడా తాను తీసిన వివిధ కోణాలకు, తాజా పరిస్థితుల నేపథ్యంలో రుణమాఫీపై రైతులు ఎదురుకుంటున్న ఫ్యూచర్ ఫొటోలను సమాచార శాఖకు అందజేశారు. ఆ ఫొటోను ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతలు బెస్ట్ ఫొటోగ్రాఫర్‌గా ముచ్చర్ల విజయ్ ఎంపిక చేశారు. ఈ నెల 19న హైదరాబాద్ గ్రీన్ పార్క్‌లో జరిగే ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా విజయ్‌కు నగదు, జ్ఞాపికను అందజేయనున్నారు.

కట్టంగూరు: ప్రపంచ కన్స్యూమర్ రైట్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా కట్టంగూరు మండలం పరడ గ్రామానికి చెందిన పరడ శ్రీనివాసును ఆ సంస్థ జిల్లా చైర్మన్ సైదులు నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ వినియోగదారుల శ్రేయస్సు కోసం దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

హాలియా: హాలియా పులిమామిడి ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని హాలియా విద్యుత్ ఏఈ బాలు తెలిపారు. పాలెం స్టేజీ దగ్గరలో ట్రాన్స్‌కో 400 కేవీ కొత్తలైను వేస్తుండటం వల్ల 132 కేవీ ఎర్రబెల్లి ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 33 కేవీ పులిమామిడి ఫీడర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు.

దేవరకొండ: అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నాగవరం ప్రభాకర్‌రావు కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ అర్హత ఉన్న రైతులకు అందడంలేదని, సాంకేతిక సమస్యలు చూపుతున్నారని పేర్కొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూత న కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సముద్రాల ధన య్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారిగా కర్నాటి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

కనగల్: కనగల్ ఎక్స్‌రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. 18న పల్లకిసేవ (స్వామివారి ఊరేగింపు) 19న మహాపూర్ణాహుతి అనంతరం ఉదయం 11గంటలకు తిరుకల్యాణం (శాంతికల్యాణం) నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చింతపల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులు, దేవాలయాలపై జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. దాడులు తిరిగి పునరావృతం కాకుండా బంగ్లాదేశ్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

మునుగోడు: మునుగోడు కేజీబీవీలో ఖాళీగా ఉన్న సహాయ వంట మనిషి పోస్టు ఎంపిక కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు మండల ఇన్‌చార్జి ఎంఈవో నర్సింహ తెలిపారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా ఎంపిక చేసే ఈప్రక్రియకు 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి, వంట చేయటంలో ప్రావీణ్యం సాధించిన మహిళలు అర్హులని, ఈ నెల 24వ తేదీలోపు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

దామరచర్ల: సాగర్ కాల్వ ద్వారా చివర భూములకు నీరందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని సీపీఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ అన్నారు. ప్రభుత్వం సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి పది రోజులు గడుస్తున్నా కాల్వ చివరి భూములకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మండలంలోని కల్లేపల్లి, వజీరాబాద్ మేజర్ కాల్వ దిగువన ఉన్న పొలాలకు నీరందడం లేదన్నారు. రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని లేనిచో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నాగార్జునసాగర్: మండల పరిధిలోని చలకుర్తి నవోదయ పాఠశాలలో సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్పీక్ మైకే సంస్థ నుంచి ముగ్గురు అంతర్జాతీయ కళాకారులు సంగీత ప్రదర్శన నిర్వహించారు. న్యూఢిల్లీ సంగీత అకాడమీకి చెందిన డి.శ్రీనివాస్, ఎం.చంద్రకాంత్, బి.పవన్‌సింగ్ తబలా, మృదంగం వయోలిన్ వాయించారు. ఈ ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.